# పెన్షన్ సమస్యల పరిష్కారంకు సంఘటితంగా ఉద్యమిస్తాం...

## టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్



జగిత్యాల జులై 29 (వుదయం ప్రతినిధి) పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి సంఘటితంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు మంగళవారం జిల్లా కేంద్రంలోని టీ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా సంఘ కార్యాలయంలో పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కార్యాచరణ అనే విషయంలో తమ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి మెమోరాండం నుసమర్పించామన్నారు ఈ సందర్భంగా టీ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి పెన్షనర్స్ డైరెక్టరేట్ ను ఏర్పాటు చేయాలన్నారు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న పెన్షనర్లకు ఉద్యోగులకు ఇచ్చినట్లుగా ప్రోత్సాహక ఇంక్రిమెంట్ ప్రకటించాలన్నారు ఏప్రిల్ 2024 తర్వాత రిటైర్మెంట్ అయినవారికీ పెన్షనరీ ప్రయోజనాలు సత్వరం చెల్లించాలన్నారు పెండింగ్ డిఏ లు ఇవ్వాలని మెరుగైన పీఆర్ ప్రకటించాలని 398 రూపాయల వేతనంతో నియమించబడ్డ స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని నగదు రహిత వైద్య చికిత్స కోసం ఈహెచ్ఎస్ ను వెంటనే అమలు చేయాలి నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ని కోరామన్నారు ఈసమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బోల్లం విజయ్ కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం అసోసియేట్ అధ్యక్షులు పిసి హన్మంత రెడ్డి కోరారు జిల్లా ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు ఎండి యాకూబ్ ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు కొయ్యడ సత్యనారాయణ సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్ జగిత్యాల యూనిట్ అధ్యక్షులు బి రాజేశ్వర్ కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం కార్యదర్శి రాజ్ మోహన్ ధర్మపురి అధ్యక్షులు కండ్లే గంగాధర్ మెట్ పల్లి అధ్యక్షులు వి ప్రభాకర్ రావు మల్యాల అధ్యక్షులు ఎండి యాకూబ్ రాయికల్ అధ్యక్షులు వేణుగోపాల్ రావు జిల్లా మండల యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు

# సేవా భావంతోనే ఉన్నత పదవులు లభిస్తాయి...



మెట్ పల్లి జూలై 29 (వుదయం విలేఖరి) సేవా భవంతుని ఉన్నత పదవులు లభిస్తాయని మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి కె నాగేశ్వర్ రావు అన్నారు ఇటీవల జరిగిన తెలంగాణ జడ్జెస్ అసోసియేషన్ ఎన్నికల్లో మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ ఈసి మెంబర్ గా గెలుపొందిన సందర్భంగా ఆయనకి మంగళవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైనా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి జ్యుడిషియల్ అధికారుల సంఘానికి జగిత్యాల జిల్లా నుండి అరుణ్ కుమార్ ప్రాధాన్యత వహించడం మన అందరికీ గర్వకారణంగా ఉందన్నారు మెట్ పల్లి న్యాయధికారీగా ఉన్న అరుణ్ కుమార్ భవిష్యత్తులో కూడా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి అన్నారు బార్ అసోసియేషన్ సన్మానం తనపై మరింత బాధ్యత పెంచిందని సన్మాన గ్రహీత మరియు జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్ అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్ కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు బైరి విజయ్ కుమార్ మెట్ పల్లి బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్ సంయుక్త కార్యదర్శి గజెల్లి రామ్ దాస్ ట్రెజరర్ పడిగేల శ్రీనివాస్ ఈసి మెంబర్లు కట్ట నర్సాగౌడ్ మన్నె గంగాధర్ మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు

# ఘడి బురుజు కోనేరును సందర్శించి న జువ్వడి కృష్ణారావు



కోరుట్ల జూలై 29 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ అతి పురాతనమైన ఘడి బురుజు ప్రాంతం లోని కోనేరు ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వడి కృష్ణారావు మంగళవారం సందర్శించారు కోనేరు అభివృద్ధి పై ప్రత్యేక ద్రుష్టి సరించునున్నట్లు పేర్కొన్నారు
ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు తో పాటు పురోహితులు ప్రవీణ్ కుమార్ ఖయ్యుమ్ జిందం లక్షినారాయణ ఎంబేరి సత్యనారాయణ వాసిమ్ సలీమ్ తదితరులు పాల్గొన్నారు

### మధ్యాహ్న భోజన సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్

జనగామ,జూలై 29(వుదయం ప్రతినిధి):వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో కలెక్టర్ సత్య శారద మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. నెక్కొండ హైస్కూల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన నిర్వాహకులు సరైన భోజనం అందించడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్వాహకులను మార్చాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయుల పని తీరు సక్రమంగా లేదని చర్యలు తప్పవని హెచ్చరించారు.

# విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను నేర్పించాలి...

**బీర్పూర్ మండలం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ...**
**జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**



జగిత్యాల జూలై 29 (వుదయం ప్రతినిధి) పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యను నేర్పించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం బీర్పూర్ మండలంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలను మొత్తం సందర్శించి విద్యార్థుల స్థితిగతులను వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు అదే విధంగా విద్యా ప్రమాణాలు మౌళిక సదుపాయాల తీరును కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు క్లాస్ రూమ్ లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని కలెక్టర్ ఆరా తీశారు అదే విధంగా ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా లేదా అని కలెక్టర్ హాజరు పట్టికను పరిశీలించారు పాఠశాలలోని ప్రతీ విద్యార్థి పై ప్రత్యేక దృష్టి సారించాలని సర్కారు బడుల్లో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు పని చేస్తున్నారని భావి తరాలకు అవసరమైన విద్యా బోధన చేయడం జరుగుతున్నదని తెలిపారు వెనుక బడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వంద శాతం ప్రగతి సాధించే విధంగా విద్యా బోధనకు కృషి చేయాలన్నార విద్యార్థులతో ముఖాముఖి సంభాషణ జరిపి వారికి పాఠాలు చదివించి వారి బోధన స్థితిగతులను పరిశీలించారు పాఠశాలలో విద్యార్థుల హాజరు తరగతుల నిర్వహణ పారిశుద్ధ్య సౌకర్యాలు వంటి అంశాలను పరిశీలించారు విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా అనే విషయాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని భోజన తయారీ విషయంలో నాణ్యతా ప్రమాణాలు ఖచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు పాఠశాల తరగతి గదులలో పరిసరాల పరిశుభ్రతను పాటించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు వర్షాకాలం అయినందున దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున పాఠశాల ఆవరణంలో పిచ్చి మొక్కలు తొలగించి శానిటేషన్ చేయించాలని సూచించారు ముఖ్యంగా పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన తప్పకుండా పాటించాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు జిల్లా విద్యాధికారి రాము డిపిఓ మదన్ మోహన్ హౌసింగ్ డీ ఈ భాస్కర్ ఎమ్మార్వో సుజాత ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు

# మహిళల ఆర్థిక అభివృద్దే ప్రభుత్వం లక్ష్యం

## ప్రభుత్వ పథకాలు మహిళల పేర్లతో అమలు.
## పేట, మక్తల్ నాకు రెండు కళ్ళు.
## రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి.





నారాయణపేట టౌన్ జూలై 29(వుదయం ప్రతినిధి) మహిళల ఆర్థిక అభివృద్దే ప్రభుత్వం లక్ష్యమని, అందుకే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ పథకాలన్నీ (గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు, కళ్యాణ లక్ష్మి, షాదీముబాకర్) మహిళల పేర్లతోనే అమలు చేస్తున్నారని రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ డెవలప్మెంట్, క్రీడలు యువజన సర్వీసులు%ు% మత్స్యశాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబాలు, ఊర్లు, జిల్లా, రాష్ట్ర అభివృద్ధికి దోహదం అవుతాయన్నారు. ఒక పెద్ద కుటుంబంలో ఎప్పటికైనా అన్నదమ్ములు భాగ పరిష్కారం చేసుకున్నట్లే ఉమ్మడి మక్తల్ నియోజకవర్గంలో ఉన్న మక్తల్, నారాయణ పేట 2009 లో విడిపోయి రెండు నియోజకవర్గాలుగా ఏర్పాటు అయ్యాయని, అయినా మక్తల్, నారాయణపేట వేరు కాదని, నారాయణపేట, మక్తల్ తనకు రెండు కళ్ళు అని మంత్రి స్పష్టం చేశారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రానికి మంత్రి హోదాలో తొలిసారిగా వచ్చిన ఆయన ఇక్కడి ఎస్.ఆర్.( పోలేపల్లి ఫంక్షన్ హాల్ ) గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి తో కలిసి నారాయణ పేట మండలం, పట్టణానికి చెందిన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల ప్రగతికి పెద్దపీట వేసిందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. కొత్త రేషన్ కార్డుల పంపిణీ కొన్నేళ్ళ కల అని, ప్రజల అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం ఉండాలని, అందులో రేషన్ కార్డులు అనేవి చాలా చిన్నదని, రేషన్ కార్డులు లేక, కొత్త పేర్లు నమోదు కాక నిరుపేదలు సతమతమైనా పదేళ్ళలో గత ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. కానీ మీరు ఓట్లు వేసి గెలిపించిన, మీరు ఎనుకున్న ఈ ప్రజా ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులు అర్హులందరికీ వచ్చాయన్నారు. నారాయణ పేట ఎమ్మెల్యే చిట్టెం పర్నికా రెడ్డి డాక్టరై , తొలిసారిగా ఎమ్మెల్యే గా ఎన్నిక అయిందని, కానీ సీఎం రేవంత్ రెడ్డి, తాను ముందు నుంచి ప్రజా జీవితంలోనే ఉన్నామని, ఈ రోజు తాను, డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి ఇక్కడ మాట్లాడటానికి కారణం ప్రజలే అన్నారు. మేము ఎప్పుడూ మీ సేవకులమే అని అన్నారు. తాను సామాన్యమైన జీవితాన్నే గడపాలని కోరుకుంటానని మంత్రి చెప్పారు. పవర్ పోతే ఈ హంగు ఆర్భాటాలు ఏమీ ఉండవని అన్నారు. తమ ప్రజా ప్రభుత్వంలో 6 గ్యారెంటీలను ఇచ్చిన హామీ ప్రకారం అమలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం వరి వేస్తే ఉరి అంటే కానీ తమ ప్రభుత్వం వరి అంటే ఉరి కాదని సిరి అని చెప్పి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వరికి గిట్టుబాటు ధర 2350 ఇవ్వడంతో పాటు సన్న రకం వరికి క్వింటాకు అదనంగా 500 బోనస్ ఇస్తోందన్నారు. అంతేకాకుండా రైతులు పండించిన వరిని బోనస్ ఇచ్చి మరి కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయకుండా ఇక్కడే బియ్యం చేసి పౌరసరఫరాల శాఖ చౌక ధర దుకాణాల ద్వారా నిరుపేదలకు ఒకరికి 6 కిలోల చొప్పున ఉచితంగా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నామని, ఈ ఘనత ప్రజా ప్రభుత్వాని కే దక్కుతుందన్నారు. అప్పట్లో ఏ దసరా ఉగాది దీపావళి, రంజాన్, బక్రీద్, క్రిస్మస్ పండగలకు మాత్రమే పేదల ఇంట్లో సోనా అన్నం తినే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ప్రతి నిరుపేద ఆకలిని సన్న బియ్యంతో వండిన అన్నంతో తీరుస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం మహిళలకు అమలు చేస్తున్న ఉచిత బస్ ప్రయాణంపై ప్రతిపక్షం దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మహిళలకు గౌరవం వద్దా? వంద రూపాయలకు మహిళలు చేయి చాచాలా అని అన్నారు. 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇస్తూ ఆ బిల్లులను ప్రభుత్వం చెల్లిస్తోందన్నారు. ప్రతిపక్షాల కు వేరే పని లేదని, ఇటీవలే మాజీ మంత్రి ,మాజీ ఎమ్మెల్యేలు జూరాల డ్యాం కూలిపోతుందని ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి తప్పుదోవ పట్టించారని, కానీ నిజానికి 2009 లో 11 లక్షల క్యూసెక్కుల నీళ్ళు వస్తేనే డ్యాం చెక్కుచెదరలేదని, కేవలం లక్ష క్యూసెక్కుల నీటికే కూలిపోతోందని ప్రతిపక్షాలు ప్రచారం చేయడానికి మంత్రి తప్పు పట్టారు. గతంలో వ్యవసాయ పెట్టుబడికి అప్పులు చేసేవారని, ఇప్పుడు రైతులకు ప్రభుత్వం 250 కోట్ల రుణమాఫీ చేసిందని ఆయన తెలిపారు. ఈ 18 నెలల్లో నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేశావని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డిని అడిగితే పెద్ద జాబితా రాసి ఇచ్చిందని చెప్పారు. పూర్తిగా గుట్టల ప్రాంతమైన నారాయణ పేట పచ్చగా ఉండాలని ఈ జిల్లా వాసి రేవంత్ రెడ్డి సీఎం కావడంతో జీవో 69 ద్వారా 4500 కోట్లతో మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని మంజూరు చేశారని, రాబోయే కాలంలో నారాయణపేట మరో తూర్పు, పశ్చిమ గోదావరి అవుతుందని మంత్రి పేర్కొన్నారు. నారాయణపేట ప్రగతి పథంలో నడుస్తోందన్నారు. కానీ ఈ ఎత్తిపోతల పథకాన్ని కూడా ప్రతిపక్షం అడ్డుకుంటుందని, మక్తల్ నుంచి నీళ్లు వెళ్లే ఊరుకోమని ప్రకటనలు చేస్తున్నారని, ఆ మాటకొస్తే ఆల్మట్టి, నారాయణపూర్ నుంచి నీళ్లు వదలక పోతే మన పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. దాదాపు లక్షా 25 వేల ఎకరాలకు సాగు నీరు అందించే ఈ ఎత్తిపోతల పథకం వేరే ఎవరు సీఎం అయినా సాధ్యం అయ్యేది కాదని ఆయన తెలిపారు. ఇదో బృహత్తరమైన ఆలోచన అని మనం సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలపాలి అన్నారు. ముఖ్యంగా మక్తల్ నారాయణపేట కోడంగల్ ప్రజలు ఆలోచించాలి అన్నారు. ప్రతిపక్షాలు నిజం తెలుసుకోవాలని, ఒకరి మనోభావాలు దెబ్బ తీసే విధంగా మాట్లాడవద్దన్నారు. ఈ మధ్య సీఎం, మంత్రులను తిట్టడం వారికి చాలా సులువు అయిందన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ అంటూ ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, తాము నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను 175 కోట్లతో పార్టీలకు అతీతంగా, ఎక్కడా అవినీతికి తావు లేకుండా నిర్మించి ఇస్తున్నామన్నారు. నారాయణ పేట నియోజకవర్గంలో మొదటి విడతగా 3500 మంజూరు చేశామని, వీటిని తొందరగా పూర్తిచేస్తే అదనంగా మరో 3500 ఇండ్లను మంజూరు చేయించే బాధ్యత తనది అని మంత్రి భరోసా ఇచ్చారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లులను ఇప్పించే బాధ్యత తనది అన్నారు. రూ.200 కోట్లతో నారాయణపేట కు ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అయిందని చెప్పారు. మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ, ఎంసీ హెచ్ వచ్చాయని, రాష్ట్రంలోనే మహిళలకు ఇచ్చిన మొదటి పెట్రోల్ పంపు నారాయణపేట లోనే ఉందన్నారు. 18 నెలలో ఈ నియోజకవర్గానికి ఎన్నో సబ్ స్టేషన్లు మంజూరు అయ్యాయన్నారు. 160 కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చామన్నారు. తమ ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేయాలని సంకల్పం తీసుకున్నదని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బాగుంట తమ పిల్లలకు మంచి చదువులు చెప్పించేందుకు తల్లులు తాపత్రయ పడతారన్నారు. తాను మంత్రి అయ్యాక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి ఫోన్ చేసి అభివృద్ధి పనులు అడిగిందని, తాను మాత్రం తన ఛాంబర్ లో తన పక్కనే కుర్చీ వేసుకుని కూర్చోమని చెప్పానని, తాతా నర్సిరెడ్డి పేరు నిలబెట్టాలని ఆయన ఎమ్మెల్యే కు సూచించారు. తాను తిరిగిన ఊరు ఇదని,ఇక్కడి గౌడుగు గేరిలోని అమ్మమ్మ పోషల్ శివమ్మ ఇంట్లో ఉన్నానని, మక్తల్ లో సినిమా టాకీస్ లేని సమయంలో సైకిల్ పై నారాయణ పేటకు వచ్చి ఇక్కడి బాలాజీ టాకీస్ లో సినిమా చూశానని ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి తన చిన్ననాటి, కళాశాల నాటి జ్ఞాపకాలను గుర్తు చేశారు. నారాయణపేట కు న్యాయం చేయడం తన ధర్మం అన్నారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ప్రతి మండలంలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ జరుగుతోందని, కొత్త కార్డుల ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని, అర్హులైన వారు మీ సేవా కేంద్రాలలో దరఖాస్తు చేసుకుంటే కొత్త కార్డులు వస్తాయని తెలిపారు. సీఎం ఏప్రిల్ నెలలో ప్రారంభించిన సన్న బియ్యం కార్యక్రమానికి క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని ఆమె చెప్పారు. జిల్లాలో రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం , బిల్లుల చెల్లింపు వేగంగా కొనసాగుతోందని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి మాట్లాడుతూ... పార్టీ అధికారంలో లేనప్పటి నుంచి తన నాన్న చిట్టెం వెంకటేశ్వర రెడ్డి కి మంత్రి వాకిటి శ్రీహరి తో మంచి సత్సంబంధాలు ఉండేవని తెలిపారు. ఈ రోజు మంత్రి పదవిలో బాబాయ్ శ్రీహరిని చూస్తే తనకు గర్వంగా ఉందన్నారు. తన శాఖల్లో ఏం అవసరం ఉన్నా , ఏం అడిగినా నారాయణపేటకు ఇవ్వాలని ఆమె కోరారు. నిరుపేదల ఎన్నో ఏళ్ల రేషన్ కార్డులు కల కాంగ్రెస్ ప్రభుత్వంలో నెరవేరిందని, కొత్త కార్డుల అందుకున్న వారందరికీ ఆమె శుభాకాంక్షలు తెలిపారు. తాను ఎన్నికల ప్రచారంలో తిరిగే సమయంలో చాలా మంది రేషన్ కార్డులు, ఇండ్ల గురించే అడిగారని, ఈ ప్రభుత్వంలో ఆ రెండింటితో పాటు ఇతర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. వచ్చిన 3500 ఇండ్లలో ఒక్క నారాయణ పేట కే 900 ఇండ్లు మంజూరు చేశామని తెలిపారు. వచ్చిన వాటి గురించి ఎవ్వరూ చెప్పరని,రాని వాటి గురించే చెప్తారన్నారు. తాను సేవకురాలిగా పని చేసి వచ్చే మూడేళ్ల లో ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్ , మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, ఆర్డీఓ రామచందర్ నాయక్, మత్స్య సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతు కుమార్,సివిల్ సప్లై అధికారి బాలరాజు,అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి...

**ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలి...**
**జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**



జగిత్యాల జూలై 29 (వుదయం ప్రతినిధి) రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ సూచించారు ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు రోజుకు ఎన్ని ఓపి లను చూస్తున్నారని అడిగి తెలుసుకున్నారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని చుట్టుపక్కల ఖాళీ ప్లేస్ ఆవరణంలో పిచ్చి మొక్కలు ముండ్ల చెట్లు తొలగించి వెంటనే శానిటేషన్ చేపించాలని అధికారులకు సూచించారు మంగళవారం బీర్పూర్ మండలంలోని పల్లె దావఖానను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ వర్షాకాలం సీజనల్ వ్యాధులు పై అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు డెంగ్యూ మలేరియా వ్యాధులు ప్రబలకుండా అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని పేర్కొన్నారు ఆరోగ్య కేంద్రం ఆవరణంలో పేషంట్ల గదులలో శుభ్రంగా ఉండేలా చూడాలని పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు ఓపి సేవలు రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్ మెడికల్ ఫార్మసి రిజిస్టర్ పరిశీలించి డాక్టర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించారు ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రీనివాస్ ఎమ్మార్వో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అదనపు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు



లక్షెట్టిపేట, జూలై 29 (వుదయం ప్రతినిధి): మండలంలోని జెండా వెంకటాపూర్ సబ్ స్టేషన్ లో మంగళవారం అదనంగా 5ఎంఎ పవర్ గల ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశామని ఎన్ పి డి సి ఎల్ సూపరిండెంట్ ఇంజనీర్ జాడే ఉత్తమ్ అన్నారు. వ్యవసాయానికి నాణ్యమైన కోతలు లేని విద్యుత్ అందించడానికి అదనపు పవర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యుత్ మోటర్లు కాలిపోకుండా, రైతులు ఆర్థికంగా నష్టపోకుండా నాణ్యమైన విద్యుత్ అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజినల్ ఇంజనీర్ ఎంఏ కైసర్, డిఈ బానోత్ రాజన్న, ఎం ఆర్ టి ఏడి శరత్ కుమార్, లక్షెట్టిపేట ఏడిఈ ఎం. ప్రభాకర్ రావు ఏఈ గణేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# పుస్తకం విలువ తెలుసుకో సమాజంలో జ్ఞానం పెంచుకో....

## నాయి తాలిం సమితి జాతీయ అధ్యక్షులు పి ఉషారాణి....





అన్నపురెడ్డిపల్లి, జులై 29 : (వుదయం ప్రతినిధి) మండల పరిధిలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం గ్రంథాలయానికి ప్రవాస భారతీయ వాసవి సంఘం, GMR వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 37,968/- రూపాయల విలువగల పుస్తకాలను నాయి తాలిం సమితి జాతీయ అధ్యక్షులు పి ఉషారాణి గ్రంథాలయానికి వితరణ చేశారు. ఈ సందర్భంగా కొందరు మాట్లాడుతూ.... పుస్తకం విలువ తెలుసుకున్నవారికి, పుస్తకానికి ప్రత్యామ్నాయం లేదని, ఒక చినిగిన చొక్కా అయినా తుడుక్కొని, కానీ ఒక మంచి పుస్తకం కొనుక్కో అని ఆ రోజుల్లో గాంధీ గారు చెప్పిన మాటలు విద్యార్థులకు గుర్తు చేశారు. ఒక పుస్తకం మాత్రమే ఎన్నో లక్షల మస్తిష్కాలను కదిలించగలరు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఉండేటి ఆనంద్ కుమార్, ఉపాధ్యాయులు సుధాకర్, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, శాంతి కుమారి, రాజ్యలక్ష్మి, పద్మ , సుశీల, మోతీలాల్, జయరాం, మీరా హుస్సేన్, శ్రీనివాసరావు, కాంప్లెక్స్ ఉపాధ్యాయులు, సీఆర్పీలు శిరీష నాగమణి సీసీఓ రమణ తదితరులు పాల్గొన్నారు..

# సినారె జయంతోత్సవాలు...



మెట్ పల్లి జూలై 29 (వుదయం విలేఖరి) జాతీయ సాహిత్య పరిషత్ మెట్పల్లి సినారే సింగిరెడ్డి నారాయణరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ సాహిత్య పరిషత్ మెట్పల్లి వారు స్థానిక శిశు మందిర్ పాఠశాలలో సినారె ఫోటోకు పూలదండలు పుష్పాలు సమర్పించి వారితో కవులకు ఉన్నటువంటి సాన్నిహిత్యాన్ని వారి యొక్క అనుభవాన్ని పంచుకున్నారు అదేవిధంగా కవులు తమ యొక్క కవితల ద్వారా వారి పట్ల గల అభిమానాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో జాతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు నంబి రాజేందర్ శర్మ ప్రధాన కార్యదర్శి మగ్రి భాస్కర్ కోశాధికారి అశోక్ గౌరవ అధ్యక్షులు మట్టెల గంగాధర్ ఉపాధ్యక్షులు శివానంద్ చొప్పరి శ్రీనివాస్ తంగళ్ళపల్లి నవీన్ మనోజ్ కుమార్ గోలి సుధాకర్ గారు సరస్వతి శిశు మందిర్ ప్రధాన ఆచార్య సౌమ్య ఆచార్య రాజ్యలక్ష్మి శివరాత్రి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు తదుపరి పాల్గొన్న వారందరికీ తీపి పంపకం ప్రధాన కార్యదర్శి మగ్రి భాస్కర్ గారు అందించారు ప్రధాన కార్యదర్శి మగ్రి భాస్కర్ గారు మాట్లాడుతూ పరుల కోసం పాటుపడని నరుని బ్రతుకు దేనికని అని సినారే రాసినటువంటి కవితను ఉటంకిస్తూ పరుల కోసం సేవ చేస్తూ ఉండాలని సినారె తను రాసినటువంటి కవితలు సమాజ శ్రేయస్సు కొరకు సమాజాభివృద్ధి కొరకు మానవ సంబంధాలకు అనుబంధ ఎంతోమంది కవులకు ఆదర్శప్రాయంగా ఒక యజ్ఞ భాండాగారంగా ఆయన రచనలు పుస్తకాలు ఎందరికో ఉపయుక్తంగా ఉన్నాయని తెలియజేశారు

# ఎంపీడీవో కి వినతి పత్రం సమర్పించిన నడి కూడా మాజీ సర్పంచ్.



పరకాల జులై 29 (వుదయం ప్రతినిధి): నడి కూడా ఎంపీడీవో గుజ్జుల విమల గారికి నది కూడా మాజీ సర్పంచ్ ఊర రవీందర్రావు వినతి పత్రం ఇవ్వడం జరిగింది కేంద్రం నుంచి జాతీయ ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపోనెంట్ ఫండ్ నిధులు కిందట 1200 కోట్లు కేంద్రం విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం వీటిని గ్రామపంచాయతీలకు విడుదల చేయాలని నడి కూడా ఎంపీడీవో జీ.విమల కి వినతిపత్రంను నడి కూడా గ్రామ మాజీ సర్పంచి ఊర రవీందర్ రావు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రకంగా నైనా మా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకపోయి మా పెండింగ్ బిల్లు ఇప్పించాలని కోరడం జరిగింది. కనీసం పంచాయతీరాజ్ మినిస్టర్ సీతక్క అధికారులు నిధులు విడుదల చేయకుండా ఇబ్బంది పెట్టడం సరైనది కాదు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పనుల నుండి గ్రామాల అభివృద్ధిలో భాగంగా గ్రామ పంచాయతీ భవనాలు సిసి రోడ్లు అభివృద్ధిలో భాగంగా గత మాజీ సర్పంచులు ప్రభుత్వాలను నమ్ముకుని అప్పులు తెచ్చి పనులు చేయడం జరిగింది. అధికారులు ఒత్తిడి తీసుకొచ్చి పనులు చేయించడమే గాని కనీసం నెలరోజుల నుండి కేంద్రం నుండి 1200 కోట్లు నిధులు వచ్చినా కూడా కనీసం పంచాయతీరాజ్ మినిస్టర్ సీతక్క గత మాజీ సర్పంచులు గాని కార్యకర్తలు గాని ప్రభుత్వాలను నమ్ముకుని పని చేస్తే కనీసం కేంద్రం నుండి వచ్చే నిధులు ఇవ్వరు,రాష్ట్రాల నుంచి వచ్చే నిధులు ఇవ్వరు, పనులు చేసి అప్పుల పాలై రాష్ట్ర మొత్తం మాజీ సర్పంచులు రోడ్డు మీద పడ్డగూడ కనీసం ప్రతిపక్షం కూడా ప్రభుత్వాన్ని నిలదీయాలి. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లధర్మ రెడ్డి కేటీఆర్ సభలో మాట్లాడడం జరిగింది.

వీరితోపాటు తెలంగాణ నియోజకవర్గం ఎమ్మెల్యేగాని మాజీ ఎమ్మెల్యేల గాని అభివృద్ధి కోసం పనులు చేసిన మాజీ సర్పంచ్ లే గాని పనులు చేసి రోడ్డు మీద పడ్డారు. కాబట్టి బిల్లులు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఎంపీడీవో కి వినతి పత్రం సమర్పించడం జరిగింది.

# ప్రైవేట్ స్కూల్ బస్సులపై ట్రాఫిక్ పోలీస్ అధికారుల తనిఖీలు

ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు

స్కూల్ వాహనాన్ని నిలిపి పత్రాలను తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ ఎస్సై



గద్వాల జూలై 29 (వుదయం ప్రతినిధి) పాఠశాల బస్సులు ప్రమాదాలు గురి చేస్తుడంతో గద్వాల ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు తన ట్రాఫిక్ సిబ్బంది తో కలిసి ప్రైవేట్ స్కూల్ బస్సులు తనిఖీ నిర్వహించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌక్ సర్కిల్ నందు జిల్లాలోని పై అధికారుల ఆదేశాల మేరకు ప్రైవేట్ స్కూల్ బస్సులపై ట్రాఫిక్ ఎస్సై బాలచంద్రుడు ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిబంధనలు పాటించకుండా ప్రైవేట్ స్కూల్ బస్సులను రోడ్లపై తిప్పితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ప్రైవేట్ స్కూల్ బస్సుకు ఫిట్నెస్, ఇన్సూరెన్స్, ఫైర్ సేఫ్టీ, ఫస్ట్ ఎయిడ్ బాక్స్, అనుభవజ్ఞులైన డ్రైవర్ తో పాటు క్లీనర్ తప్పకుండా ఉండేలా మెయింటైన్ చేయాలన్నారు. ఇందులో ఏ ఒక్కటి తగ్గిన కేసులు తప్పవన్నారు. ప్రైవేట్ పాఠశాల చెందిన బస్సులో 40 సీటింగ్ కెపాసిటీ ఉంటే అందులో 50 మంది విద్యార్థులను ఎక్కించి తీసుకెళ్తున్నారు. కెపాసిటీకి మించి విద్యార్థులను తరలించడంతో కేసులు నమోదు చేయడం జరుగుతుంది. ఈ తనిఖీలు ప్రతిరోజు కొనసాగుతాయని అన్నారు. నిబంధనలు పాటించని ప్రైవేట్ స్కూల్ బస్సులపై కేసుల నమోదు చేయడం జరుగుతుందని ట్రాఫిక్ ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలి...

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ జిల్లా చేసిన జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్



జగిత్యాల జూలై 29 (వుదయం ప్రతినిధి) మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణాలను వేగవంతంగా చేపట్టేలా వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అధికారులకు సూచించారు మంగళవారం బీర్పూర్ మండలం కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారులు చేపట్టిన ఇండ్ల నిర్మాణాలకు కలెక్టర్ భూమి పూజ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ ఇండ్లు మంజూరైన వారందరు వెంటనే నిర్మాణాలు పనులను ప్రారంభించేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన వారు నిర్దేశిత గడువు లోపు నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులను పూర్తి చేసుకునేలా క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు వివిధ కారణాల వల్ల ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించలేకపోయిన లబ్దిదారులను కలిసివారికి ఇండ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక తోడ్పాటు గురించి వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్దిదారులను జిల్లా కలెక్టర్ పలుకరించి ఇంటి నిర్మాణానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు నిర్మాణాలను పనులను వేగవంతంగా పూర్తి చేసుకోవాలని వివిధ దశలను అనుసరిస్తూ వెంట వెంటనే డబ్బులను మీ ఖాతాలో జమ చేయిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తో పాటు హౌసింగ్ డిఈ భాస్కర్ డిపిఓ మదన్ మోహన్ తహసిల్దార్ సుజాత ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# బీజేపీ పరకాల నియోజకవర్గ వివిధ మండలాల ముఖ్య నాయకులతో సమావేశం.



పరకాల జులై 29 జి ఎస్ ఆర్ గార్డెన్స్ లో ఆత్మకూరు మండల అధ్యక్షులు ఉప్పుగాల్ల శ్రీకాంత్ రెడ్డి మరియు దామర మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్ గార్ల అధ్యక్షతన స్థానిక ఎన్నికలకు సంబంధించి బిజెపి ముఖ్య నాయకులతో సమావేశమును నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హన్మకొండ బిజెపి జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి మరియు స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ బిజెపి రాష్ట్ర నాయకులు నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్. పగడాల కాళీ ప్రసాద్ రావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్. పెసరు విజయ్ చందర్ రెడ్డి . సిరింగి సంతోష్ కుమార్ రాష్ట్ర నాయకులు మంద అయిలయ్య కన్నబోయిన రాజయ్య యాదవ్ వంగాల సమ్మిరెడ్డి హాజరై కార్యకర్తలకు దిశా నిదర్శనం చేశారుఅనంతరం సమావేశాన్ని ఉద్దేశించి కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ..ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోటీ చేసేందుకు బిజెపి సిద్ధంగా ఉంది. గ్రామాల్లో అభివృద్ధి పనులకే కాదు, గ్రామీణ ప్రాంతవాసులకు సంక్షేమ పథకాలను అందిస్తున్నది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమే. ఇదే అభివృద్ధి మంత్రాన్ని ప్రజలకు వివరిస్తాం, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరేస్తాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటాలి, గ్రామస్థాయి వార్డ్ మెంబర్ నుంచి జిల్లా పరిషత్ చైర్మన్ వరకు బీజేపీ అభ్యర్థులే గెలవాలనీ, కార్యకర్తల బలం ఉన్న పార్టీ బీజేపీదే, వారి కష్టం ఎప్పుడూ మర్చిపోము. భారత ప్రధాని మోడీ సర్కార్ మూడు నెలల రేషన్ బియ్యం ఇచ్చిందని ,రైతులకు బోనస్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ మోసం చేసిందని, దేశంలో మతం పేరుమీద ఓట్లు అడిగిన పార్టీ కాంగ్రెసని అన్నారు. రేవంత్ రెడ్డి కేబినెట్లో ఎంత మంది బీసీలు ఉన్నారు? కుల గణన ప్రకారం కనీసం 8 మంత్రిత్వ పదవులు కూడా ఇంకా లేదని, మతపరమైన రిజర్వేషన్లు ఉండకూడదని బీఆర్ అంబేద్కర్ స్పష్టం చేశారు. ఆ రాజ్యాంగాన్ని మేము గౌరవిస్తాం. రాష్ట్రంలో వేలాది గ్రామాలకు అభివృద్ధికి నిధులు మంజూరు చేసింది బిజెపి కేంద్ర ప్రభుత్వమే. గ్రామాల్లోకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించండి అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల స్థానిక సంస్థల ప్రభారి గుజ్జ సత్యనారాయణ రావు దామెర మండల స్థానిక సంస్థల ఎన్నికల ప్రభారీ కాచం గురుప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పీ జయంత్ లాల్, జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, గురిజాల శ్రీరామ్ రెడ్డి, కో కన్వీనర్ మాదారపు రతన్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు గౌడ్, పావుడల మధుకర్ ఆత్మకూరు మండలం స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ బయ్యరాజు దామెర ఆత్మకూరు మండల ప్రధాన కార్యదర్శులు బయ్య పైడి ఆచార్య, రవ్వ శివప్రసాద్, గండు ముకేశ్, సూర చందర్, దామెర ఆత్మకూరు మండలాల కు చెందిన జిల్లా నాయకులు వివిధ మోర్చాల మండల అధ్యక్షులు మరియు మండల నాయకులు, శక్తి కేంద్రం ఇంచార్జిలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.



పరకాల జులై 29 (వుదయం ప్రతినిధి: గీసుగోండ మండలం కొమ్మల లక్ష్మీనర్సింహా స్వామి ఆలయ ఆర్చి గేట్ నుండి గుట్ట వరకు నిర్మించనున్న డబుల్ రోడ్డు పనులకు.(కోటి 45 లక్షలు) కొమ్మల ఆర్చ్ వద్ద మరియు బొడ్డుచింతలపల్లి నుండి నాగయ్యపల్లి వరకు( ఒక కోటి 93 లక్షలు రూపాయలు) బొడ్డుచింతలపల్లి నుండి బాలయ్యపల్లి వరకు (కోటి యాభై లక్షలు) నిర్మించనున్న బీటి రోడ్డు పనులకు బొడ్డు చింతలపల్లి గ్రామంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గత ప్రభుత్వ పాలకుల చేతుల్లో గ్రామాల్లో అభివృద్ధి నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన గ్రామాలు నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.రాబోయే రోజుల్లో ప్రజలందరి సహకారంతో నియోజకవర్గంలోని గ్రామాలు మరింత అభివృద్ధి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు.

ఈ కార్యక్రమంలో అధికారులు ,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరకాల మున్సిపాలిటీ పరిధిలో జెసిబి, స్వచ ఆటోలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.



పరకాల జులై 29 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణం నందు ఒక జె సి బి,6 స్వచ ఆటోలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ , అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ స్టాల్స్ ను అధికారులతో కలిసి సందర్శించారు. అనంతరం మహిళా సంఘాల ఉత్పత్తుల ప్రదర్శన మరియు అమ్మకాల సందర్శన స్టాల్ ను పరిశీలించారు. అంతకముందు వన మహోత్సవంలో భాగంగా అధికారులతో కలిసి మొక్కలను నాటారు. అనంతరం మున్సిపల్ కార్మిక సిబ్బందికి బట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ....జిల్లా కేంద్రంగా అభివృద్ధి చెందాల్సిన పరకాల గత పాలకుల వైఖరి వల్ల నిరాధారణకు గురైంది అని అన్నారు.పరకాల పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో కృషి చేస్తున్నానన్నారు

పరకాలలో స్కిల్ డెవలప్మెంట్ ఏర్పాటు చేయబోతున్నామని, త్వరలో సెట్విన్ రాబోతుందని అన్నారు.టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో డిపిఆర్ ద్వారా అభివృద్ధి చేస్తున్నామన్నారు. త్వరలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే నలభై కోట్లతో డ్రైనేజీ, దాదాపు 11 కోట్లతో రోడ్ల అభివృద్ధి చేస్తున్నామన్నారు. ప్రజల సహకారంతోనే పట్టణ అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజలు పరిశుభ్రత పాటించి పారిశుద్ధ్యంను పరిష్కరించడంలో భాగస్వాములు కావాలన్నారు.

పరకాలకు పూర్వ వైభవం తీసుకురావడంలో ప్రజలు సహకరించాలని అన్నారు.గత పాలకుల మోసపూరిత మాటలతో పరకాల పట్టణంలి లివెనుకబడిందన్నారు.మహిళలను కోటీశ్వరులు చేయడమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు.ఇందులో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,

నివాస గృహాలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు సరఫరా, రైతు భరోసా, 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ, యువతకు రాజీవ్ యువ వికాసం, మహిళలకు వడ్డీ లేని రుణాలను, ఇతర సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.

# ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం..

రాయపర్తి జులై 29 (వుదయం ప్రతినిధి ): చదువు మధ్యలో ఆపేసి, రెగ్యులర్గా పాఠశాలకు వెళ్లలేని వారికోసం సార్వత్రిక విద్యా విధానం ద్వారా చదువుకునే అవకాశాన్ని తెలంగాణ ఓపెన్ స్కూల్ సోసైటీ కల్పిస్తున్నదని, అడ్మిషన్లు ప్రారంభమైనట్లు రాయపర్తి ఉన్నత పాఠశాలప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి తెలిపారు. వివిధ కారణాలు వలన టెన్త్, ఇంటర్మీడియట్లో చదువు ఆపేసిన వారు మళ్లీ చదువు కొనసాగించడానికి చక్కటి అవకాశమన్నారు. జూలై 31వ తేది వరకు అడ్మిషన్? పొందవచ్చాన్నారు. పదో తరగతి చదువుకునే వారు టీసీ, బర్త్, క్యాస్ట్ , ఆధార్ సర్టిఫికెట్లు, పాస్ పోర్టు సైజ్ ఫోటో, ఇంటర్ చదువుకునేవారు. పదోతరగతి మార్కుల పట్టిక, కులం, ఆధార్ సర్టిఫికెట్లు, పాస్ పోర్టు సైజ్ ఫొటోలతో రాయపర్తి ఉన్నత పాఠశాలకు రావాలన్నారు. ఓపెన్ టెన్త్, ఇంటర్ సర్టిఫికెట్లకు ప్రభుత్వం గుర్తింపు ఉంటుందని, ఉన్నత చదువులు, పదోన్నతులు, ఉద్యోగాలకు కూడా అర్హత ఉంటుందని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు రాయపర్తి సెంటర్? కో ఆర్డీనేటర్? జి సునీత, జి సురేందర్ ఎస్ ఏ తెలుగు రాయపర్తి గ్రామ వాస్తవ్యులు8309450962 Zphs రాయపర్తి 9059023136, 9059071106, నెంబర్ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు.

# నర్సంపేటలో పద్మశాలి సంఘం ఎన్నికలు.

అధ్యక్షులుగా గాజుల సాంబయ్య, ప్రధాన కార్యదర్శిగా బాల్న జగన్.



నర్సంపేట జూలై 29(వుదయం (ప్రతినిధి): నర్సంపేట పట్టణంలో అఖిల భారత పద్మశాలి సంఘం నర్సంపేట పట్టణ కమిటీని నూతనంగా ఎన్నుకున్నారు. నర్సంపేట పట్టణ కమిటీ అధ్యక్షులుగా గాజుల సాంబయ్య, మరియు ప్రధాన కార్యదర్శి బాల్నే జగన్ ని, మరియు మండల కమిటీ ఇన్చార్జ్ లుగా గుళ్ళపల్లి సుధాకర్ బలభద్ర రవీందర్, దిడ్డి గణేష్, రాంపెల్లి లింగమూర్తి, బూరచంద్రావు లను వరంగల్ జిల్లా అఖిలభారత పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు ఆడెపు రవీందర్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వడ్నాల నరేందర్, వరంగల్ జిల్లా మాజీ కార్పొరేటర్ సంగెపు శ్రీనివాసు ల ఆధ్వర్యంలో నియమించడం జరిగింది. ఈ నియామకాన్ని ఉద్దేశిస్తూ నూతనంగా ఎన్నికైనటువంటి గాజుల సాంబయ్య, బాల్న జగన్ మాట్లాడుతూ మా మీద నమ్మకంతో మాకు కేటాయించిన పదవులకు న్యాయం చేకూరుస్తామని కులాన్ని అభివృద్ధి పథంలోకి నడిపిస్తామని నూతనంగా సభ్యత్వ నమోదు పది రూపాయలతో స్వీకరించిన వారికి 10 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ కల్పిస్తామని ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకుంటామని పద్మశాలి కుల వైభవాన్ని చాటి చెబుతామని ఈ సందర్భంగా తెలియజేశారు. పట్టణ పద్మశాలీలు, ప్రతి ఒక్కరూ అఖిలభారత పద్మశాలి సంఘం యొక్క సభ్యత్వాన్ని స్వీకరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాసాని సుదర్శన్, కూచన లింగయ్య, తుమ్మ ఏకాంబరం, పెండం భాస్కర్, ఆడెపు చంద్రశేఖర్, ఆడెపు రాజయ్య, కొండ్లె క్రాంతి కుమార్, సమ్మయ్య, బంక పరమేష్, సామల సత్యం, కొబ్బరికాయల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ పులుల దినోత్సవం



లక్షెట్టిపేట, జూలై 29 (వుదయం ప్రతినిధి): అంతర్జాతీయ పులుల దినోత్సవాన్ని మంగళవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

పట్టణంలోని గుడ్ షెఫర్డ్ హైస్కూల్లో విద్యార్థులకు ప్రకృతి పరిరక్షణలో పులుల ప్రాముఖ్యత పై ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఓ అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ..... ప్రకృతి పరిరక్షణలో పులుల ప్రాముఖ్యత ఎంతో ఉంటుందన్నారు. పులులను రక్షించి వాటి సంఖ్యను పెంచడానికి ఫారెస్ట్ అధికారులు ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు.లక్షెట్టిపేట ఫారెస్ట్ రేంజ్ పరిధిలో ఆరు నెలల నుండి ఆడ పులి తిరుగుతున్నట్లు తెలిపారు. తడోబా నుండి పులులు కవ్వాల్ టైగర్ రిజర్వులోకి వస్తున్నాయని, వాటిని రక్షించడానికి ఫారెస్ట్ ఉన్నత అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వై. శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సెబస్టియన్, ఎఫ్బి ఓ లు అత్తే సత్తయ్య, రాజశేఖర్, రాజమణి, సుమలత, ఎనిమల్ ట్రాకర్ కలీం, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ గా అప్పారావు

కొత్తగూడెం, జూలై 29(వుదయం ప్రతినిధి): కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ గా అప్పారావు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో సబ్ రిజిస్ట్రార్ గా పనిచేసిన వేణుమాధవ్ గత ఏప్రిల్ నుంచి సెలవులో ఉన్నారు. అప్పటి నుంచి గత వారం వరకు కిరణ్ బాధ్యతలు నిర్వర్తించారు. ఇటీవల కిరణ్ కూడా లీవ్ పై వెళ్లడంతో అప్పారావును కరీంనగర్ నుంచి ఇక్కడికి బదిలీ చేశారు.

## స్థానిక ఎన్నికల్లో బీసీలకు అండగా నిలవాలి

భద్రాచలం, జూలై 29(వుదయం (ప్రతినిధి): స్థానిక ఎన్నికల్లో బీసిలకు అండగా నిలవాల్సిన భాద్యత అందరిపై ఉందని టీపీసీసీ జనరల్ సెక్రటరీసెక్రరటరీ నాగా సీతారాములు అన్నారు. మంగళవారం సుజాతనగర్ లోని తన నివాసంలో ఆయనను బీసీ ఐక్యవేదిక, బీసీ జాతీయ సలహాదారులు మిట్టపల్లి సాంబయ్య ఆధ్వర్యంలో బీసీ నాయకులు కలిశారు. ఆయనను టీపీసీసీ జనరల్ సెక్రటరీగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీతారాములును శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఖమ్మం మంత్రులపై బిజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కీలక వ్యాఖ్యలు

ఖమ్మం, జూలై 29(వుదయం (ప్రతినిధి): ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారు. ఎప్పుడూ సీఎం కుర్చీ గుంజుకుందామనే ఉంటుంది కానీ ప్రజల గురించి ఆలోచించరని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు.

మంగళవారం ఖమ్మంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. ఇక్కడ ముగ్గురు మంత్రులు ఉన్న అభివృద్ధి జరిగింది ఏంటని ప్రశ్నించారు. ఉమ్మడి జిల్లాలో పర్యటనకు సంబంధించి అనేక కేంద్రాలు ఉన్నాయని.. కానీ ఏ మంత్రి పట్టించుకోవడం లేదన్నారు.

